# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక : 136 | సోమవారం 19, జనవరి 2026 | పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com


# ద్రోహ బుద్ధి అనేది రేవంత్ రెడ్డి డీఎన్ఏలోనే ఉంది



**హైదరాబాద్, (ప్రజాస్వరం):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మంలో చేసిన అనుచిత వ్యాఖ్యలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభా పక్ష డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ముమ్మాటికీ రేవంత్ రెడ్డిది ద్రోహ చరిత్ర.. అడుగడుగునా వెన్నుపోట్లు.. అనుక్షణం అబద్ధాలు.. రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానమే ద్రోహాల పుట్ట. ద్రోహ బుద్ధి అనేది రేవంత్ రెడ్డి డీఎన్ఏలోనే ఉందన్నారు. సమైక్యవాదుల కొమ్ముకాస్తూ, స్వరాష్ట్ర కాంక్షతో పోరాడిన ఉద్యమకారుల మీద తుపాకీ

..మిగతా 3లో

# కాంగ్రెస్‌లో చేరి తప్పు చేశా..!

**పటాన్‌చెరు MLA గూడెం మహిపాల్‌రెడ్డి హాట్‌కామెంట్స్**

**మున్సిపల్ ఎన్నికల్లో BRS అభ్యర్థులను గెలిపించాలి**

**అప్పటి పరిస్థితుల వల్ల తప్పటడుగు వేసి కాంగ్రెస్‌లో చేరా**

**మూడుసార్లు BRS నుంచి ఎమ్మెల్యేగా గెలిచా. -మహిపాల్‌రెడ్డి**



02

# ముఖ్యమంత్రివా..? ముఠా నాయకుడివా..?

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజం**

**బీఆర్ఎస్ జెండా గద్దెలు కూల్చాలన్నారంటూ తీవ్ర ఆగ్రహం**

**శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా సీఎం వ్యాఖ్యలున్నాయని ఆరోపణ**

**సీఎం రేవంత్‌పై చర్యలు తీసుకోవాలని డీజీపీని డిమాండ్ చేసిన కేటీఆర్**

**పాత బాస్ ఆదేశాలతోనే రేవంత్ పనిచేస్తున్నారని విమర్శ**



**హైదరాబాద్, (ప్రజాస్వరం):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ జెండా గద్దెలను ధ్వంసం చేయాలంటూ సీఎం మాట్లాడడం ఏంటంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన ముఖ్యమంత్రి, హోంమంత్రి పదవుల్లో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. "ముఖ్యమంత్రివా లేక ముఠా నాయకుడివా?" అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధమైన బాధ్యతలను మరిచి, అసాంఘిక చర్యలను ప్రోత్సహించేలా మాట్లాడటం ద్వారా సీఎం తన స్థాయిని దిగజార్చుకున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజల గుండెల్లో గులాబీ జెండాకు ఉన్న స్థానాన్ని చూసి ముఖ్యమంత్రికి మైండ్ బ్లాక్ అయినట్లుందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్

..మిగతా 2లో

# మీరు, మీరు చూసుకోండి... మా మంత్రుల జోలికి రావొద్దు

**మీడియా సంస్థల మధ్య గొడవలుంటే తలుపులు మూసుకొని కొట్టుకోవాలన్న సీఎం రేవంత్**

**మంత్రులను బద్నాం చేయవద్దు, రాసేముందు తన వివరణ తీసుకోవాలని సూచన**

**సింగరేణి టెండర్లలో అవినీతికి తావులేదు, అనుభవం ఉన్నవారికే కాంట్రాక్టులు అని స్పష్టం**

**అయోధ్యలా భద్రాచలాన్ని అభివృద్ధి చేస్తామని హామీ, బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు**

**ఖమ్మంలో రూ.362 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన**



**హైదరాబాద్, (ప్రజాస్వరం):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా సంస్థలపై తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. తమ మంత్రుల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వార్తలు రాయవద్దని, మీడియా సంస్థల మధ్య ఏవైనా గొడవలుంటే తలుపులు మూసుకుని కొట్టుకోండి అని ఘాటుగా వ్యాఖ్యానించారు. సింగరేణి బొగ్గు గనుల కేటాయింపులో కుంభకోణం జరిగిందంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏదులాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మీడియాను

..మిగతా 2లో

## టార్గెట్ ట్రాఫిక్..!

**యువ ఐపీఎస్‌లకు కీలక బాధ్యతలు**

**ట్రాఫిక్ సమస్యలకు క్షేత్రస్థాయి పరిష్కారం**

**'ఫ్యూచర్ సిటీ' కమిషనరేట్‌పై ఫోకస్**

**అక్రమాలపై విజిలెన్స్ బలోపేతం**

02

## దోచుకో.. దాచుకో.. పంచుకో అనేలా కాంగ్రెస్ పాలన

**రాధాకృష్ణపై జగదీష్ రెడ్డి ఫైర్**

**కేసీఆర్‌పై విషరసాయుధ ఆరోపణలు**

**ఐఏఎస్ పేర్లు లాగడంపై ఆగ్రహం**

**SIT/ACB విచారణ డిమాండ్**



**హైదరాబాద్, (ప్రజాస్వ-రం):** ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ లక్ష్యంగా మాజీ మంత్రి , బీఆర్ఎస్ సీనియర్‌నాయకులుజగదీష్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాధాకృష్ణ తన పత్రికలో రాస్తున్న కథనాలు, విశ్లేషణలు అత్యంత జుగుప్సాకరంగా ఉన్నాయని, వాటిపై తక్షణమే విచారణ జరపాలని [illegible] చేశారు.పత్రికా విలువల

..మిగతా 2లో

## కట్టు కథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదు

**నైనీ బొగ్గు గని మైనింగ్ టెండర్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించిన భట్టి**

**కొత్తగా టెండర్లు పిలవాలని సింగరేణి యాజమాన్యానికి ఆదేశం**

**తనపై వచ్చిన ఆరోపణలు కట్టుకథలని తీవ్రంగా ఖండన**

**దివంగత నేత వైఎస్‌తో ఉన్న స్నేహం వల్లే కొందరు టార్గెట్ చేస్తున్నారని వ్యాఖ్య**

**టెండర్ నిబంధనలు సింగరేణి నిర్ణయిస్తుందని, మంత్రి కాదని స్పష్టీకరణ**




**హైదరాబాద్, (ప్రజాస్వరం):** తనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. నైనీ కోల్ బ్లాక్ మైనింగ్ టెండర్‌ను రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) యాజమాన్యాన్ని ఆదేశించినట్లు ఆదివారం ప్రకటించారు. ప్రభుత్వ రంగ సంస్థలకు కేంద్రం నిర్దేశించిన నిబంధ[illegible] కొత్తగా టెండర్లు పిలవాలని

..మిగతా 2లో

## మీలాంటి పక్షపాతిని చూడలేదు

**బాలీవుడ్‌లో మతపరమైన వివక్ష ఉందన్న ఏఆర్ రెహమాన్**

**ఆయన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన నటి కంగనా రనౌత్**

**రెహమాన్‌ను విద్వేషపూరిత వ్యక్తి అంటూ విమర్శలు**

**'ఎమర్జెన్సీ'కి సంగీతం అందించేందుకు నిరాకరించారని ఆరోపణ**



**హైదరాబాద్, (ప్రజాస్వరం):** బాలీవుడ్‌లో మతపరమైన వివక్ష ఉందంటూ ఆస్కార్ విజేత, ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతుండగా, ఈ వివాదంలోకి నటి, ఎంపీ కంగనా రనౌత్ ప్రవేశించారు. రెహమాన్‌పై ఆమె తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రెహమాన్ ఒక ద్వేషపూరిత, పక్షపాత వ్యక్తి అని, గతంలో ఆయన తనను కలవడానికి కూడా నిరాకరించారని సంచలన




## హిందూయేతరులకు ఇక్కడ ప్రవేశం లేదు..

**'హర్ కీ పౌరీ'లో వెలసిన బోర్డులు**

**పవిత్రతను కాపాడేందుకే ఈ చర్యలని చెబుతున్న గంగాసభ**

**1916 నాటి మున్సిపల్ చట్టాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడి**

**అన్ని ప్రవేశ మార్గాల వద్ద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు**

**ఈ అంశంపై సమీక్ష జరుపుతున్నామన్న ఉత్తరాఖండ్ ప్రభుత్వం**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):** ప్రముఖ పుణ్యక్షేత్రం హరిద్వార్‌లోని హర్ కీ పౌరీ వద్ద హిందూయేతరుల ప్రవేశాన్ని నిషేధిస్తూ బోర్డులు ఏర్పాటు చేయడం

..మిగతా 2లో

# కాంగ్రెస్‌లో చేరి తప్పు చేశా.!

- పటాన్‌చెరు MLA గూడెం మహిపాల్‌రెడ్డి హాట్‌కామెంట్స్
- మున్సిపల్ ఎన్నికల్లో BRS అభ్యర్థులను గెలిపించాలి
- అప్పటి పరిస్థితుల వల్ల తప్పటడుగు వేసి కాంగ్రెస్‌లో చేరా
- మూడుసార్లు BRS నుంచి ఎమ్మెల్యేగా గెలిచా. -మహిపాల్‌రెడ్డి



హైదరాబాద్, (ప్రజాస్వరం):

సంగారెడ్డి జిల్లా పటాంచెరు రాజకీయాల్లో ఒక్కసారిగా కలకలం రేగింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన పటాంచెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తన నిర్ణయంపై బహిరంగంగానే పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరడం తాను చేసిన ఒక "తప్పటడుగు" అని ఆయన వ్యాఖ్యానించడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అయింది. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలోకి మారడం వల్ల తన నియోజకవర్గానికి లేదా నియోజకవర్గ ప్రజలకు కనీసం "వెంట్రుక వాసి" కూడా ప్రయోజనం కలగలేదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల విషయంలో ప్రభుత్వం నుంచి ఆశించిన సహకారం అందడం లేదనే అర్థం వచ్చేలా ఆయన మాట్లాడారు. అప్పటి రాజకీయ పరిస్థితుల వల్ల ఒత్తిడికి లోనై కాంగ్రెస్‌లో చేరానే తప్ప, దాని వల్ల ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదని ఆయన స్పష్టం చేశారు.

తాను మూడు సార్లు బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన విషయాన్ని మహిపాల్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆయన తన అనుచరులకు, కార్యకర్తలకు కీలక దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఉన్న 104 మంది కౌన్సిలర్లు, వివిధ కుల సంఘాలు, వ్యాపార వర్గాలతో సత్సంబంధాలు కలిగి ఉండి పార్టీని బలోపేతం చేయాలని ఆయన కోరారు. కుల సంఘాల వారీగా, వర్గాల వారీగా విభాగాలు ఏర్పాటు చేసుకుని మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రాధాన్యత దక్కడం లేదని భావిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వ్యాఖ్యలు, ఆయన త్వరలోనే మళ్లీ బీఆర్ఎస్ గూటికి చేరుతారనే సంకేతాలను ఇస్తున్నాయి. ఈ పరిణామం పటాంచెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బగా భావించవచ్చు.

# మీలాంటి పక్షపాతిని చూడలేదు

మొదటిపేజీ తరువాయి



ఆరోపణలు చేశారు.

ఇటీవల బీబీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఏఆర్ రెహమాన్ మాట్లాడుతూ, గత ఎనిమిదేళ్లలో హిందీ చిత్ర పరిశ్రమలో ఒక 'పెద్ద మార్పు' జరిగిందని, ఇది మతపరమైన అంశం (కమ్యూనల్ థింగ్) కావచ్చని అభిప్రాయపడ్డారు. దీనివల్లే తనకు బాలీవుడ్‌లో పని తగ్గిందని, ఈ విషయం తనకు పరోక్షంగా తెలిసిందని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై ఇప్పటికే శోభా డే, షాన్, జావేద్ అఖ్తర్ వంటి ప్రముఖులు స్పందించగా, ఇప్పుడు కంగనా ఘాటుగా బదులిచ్చారు.

ఈ విషయంపై తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో కంగనా ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. "ప్రియమైన ఏఆర్ రెహమాన్ గారూ, నేను కాషాయ పార్టీ (బీజేపీ)కి మద్దతు ఇస్తున్నందుకు ఇండస్ట్రీలో ఎన్నో వివక్షలు, పక్షపాతాలు ఎదుర్కొంటున్నాను. కానీ నా జీవితంలో మీలాంటి ద్వేషపూరిత, పక్షపాత వైఖరి ఉన్న వ్యక్తిని ఎప్పుడూ చూడలేదు" అని ఆమె తీవ్రంగా విమర్శించారు.

తాను దర్శకత్వం వహించిన 'ఎమర్జెన్సీ' చిత్రానికి సంగీతం అందించమని రెహమాన్‌ను సంప్రదించానని, అయితే ఆయన కనీసం కథ వినడానికి కూడా ఇష్టపడలేదని కంగనా ఆరోపించారు. "నేను మీకు కథ చెప్పాలనుకున్నాను. కానీ కథ చెప్పడం అటుంచి, నన్ను కలవడానికే మీరు నిరాకరించారు. అది ఒక వర్గానికి సంబంధించిన 'ప్రచార చిత్రం' అని భావించి, అందులో భాగం కావడానికి మీరు ఇష్టపడలేదని నాకు తెలిసింది" అని ఆమె పేర్కొన్నారు.

అయితే, తన 'ఎమర్జెన్సీ' చిత్రాన్ని విమర్శకులు ఒక 'మాస్టర్‌పీస్' అని ప్రశంసించారని, సమతుల్య దృక్పథంతో ఉందని ప్రతిపక్ష నేతలు కూడా మెచ్చుకున్నారని కంగనా తెలిపారు. "కానీ మీరు ద్వేషంతో అంధులయ్యారు. మిమ్మల్ని చూస్తే జాలిగా ఉంది" అంటూ తన పోస్ట్‌ను ముగించారు. కంగనా చేసిన ఈ వ్యక్తిగత ఆరోపణలతో బాలీవుడ్‌లో పక్షపాతం, రాజకీయాలపై జరుగుతున్న చర్చ మరింత తీవ్రరూపం దాల్చింది.

# ముఖ్యమంత్రివా..? ముఠా నాయకుడివా..?

మొదటిపేజీ తరువాయి

అయిందని, తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే సీఎంకు మతిభ్రమించిందని, ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని అన్నారు.

సోషల్ మీడియాలో చిన్న పోస్టు పెడితేనే కేసులు పెట్టి అరెస్టులు చేసే పోలీసు శాఖ, ఇప్పుడు నేరుగా హింసను ప్రేరేపించేలా మాట్లాడిన ముఖ్యమంత్రిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర డీజీపీ తక్షణమే స్పందించి, సీఎంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉంటూ రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీ పాట పాడటం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని కేటీఆర్ ఆరోపించారు. గత రెండేళ్లుగా తన పాత బాస్ ఆదేశాల మేరకే తెలంగాణ జలహక్కులను కాలరాశారని, నేటి వ్యాఖ్యలతో ఆయన నిజస్వరూపం బట్టబయలైందని అన్నారు. కాంగ్రెస్ మునిగిపోయే నావ అని అర్థం కావడంతోనే, దాని నుంచి బయటకు దూకేందుకు రేవంత్ రంగం సిద్ధం చేసుకుంటున్నారని విమర్శించారు.

ఒకవైపు బీజేపీతో చీకటి ఒప్పందాలు, మరోవైపు టీడీపీని రాష్ట్రంపై రుద్దే ప్రయత్నాలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందని హెచ్చరించారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తెలంగాణకు ద్రోహం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని కేటీఆర్ స్పష్టం చేశారు.



# మీరు, మీరు చూసుకోండి... మా మంత్రుల జోలికి రావొద్దు

మొదటిపేజీ తరువాయి

ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "మీకు గొడవలుంటే మీరు, మీరు చూసుకోండి. మా మంత్రుల జోలికి మాత్రం రావొద్దు. ఏదైనా రాసేముందు నన్ను వివరణ అడగండి, నేను ఎప్పుడైనా అందుబాటులో ఉంటాను. అంతేకానీ మా మంత్రులను బద్నాం చేయొద్దు. వారిపై వార్తలు వస్తే నా గౌరవానికి భంగం కలుగుతుంది" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు మీడియా సంస్థల మధ్య వివాదం నడుస్తోందన్న ప్రచారం నేపథ్యంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. బీఆర్ఎస్ నేతలు బలపడేలా తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఆ రెండు మీడియా సంస్థలకు హితవు పలికారు.

అనంతరం సింగరేణి అంశంపై మాట్లాడుతూ, కొన్ని పత్రికలు బొగ్గు మాయమైందని, కుంభకోణం జరిగిందని అసత్యాలు రాస్తున్నాయని విమర్శించారు. "సింగరేణి టెండర్లను అనుభవం ఉన్న సంస్థలకే ఇస్తాం. ఇందులో ఏ మాత్రం అవినీతికి తావు లేదు. మా రెండేళ్ల పాలనలో ఎలాంటి అవకతవకలు జరగలేదు" అని ఆయన స్పష్టం చేశారు.

ఖమ్మం జిల్లా నుంచే తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని గుర్తు చేసుకున్న రేవంత్, జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా రూ.362 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, ఆ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డు పొందాలంటే ఎవరో ఒకరు చనిపోవాల్సిన దుస్థితి ఉండేదని, కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చిందని తెలిపారు. ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం ఇస్తే, తాము ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని, వైఎస్ఆర్ ఉచిత విద్యుత్ స్ఫూర్తితో 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నామని వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను పేదలకు కేటాయించామని చెప్పారు.



భద్రాచలం అభివృద్ధిపై మాట్లాడుతూ, కేసీఆర్ రూ.100 కోట్లు ఇస్తానని మాట తప్పారని, తమ ప్రభుత్వం భూసేకరణ పూర్తి చేసి అయోధ్య తరహాలో భద్రాద్రిని అద్భుతంగా తీర్చిదిద్దుతుందని హామీ ఇచ్చారు. మంత్రులంతా సమన్వయంతో పనిచేస్తున్నారని, రాబోయే పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.




# హిందూయేతరులకు ఇక్కడ ప్రవేశం లేదు..

మొదటిపేజీ తరువాయి

చర్చనీయాంశమైంది. ఘాట్‌ల నిర్వహణ చూసే శ్రీ గంగాసభ ఈ చర్య తీసుకుంది. హర్ కీ పౌరీకి వెళ్లే అన్ని ప్రవేశ మార్గాల వద్ద, వంతెనల రెయిలింగ్‌లు, స్తంభాలపై "అహిందూ ప్రవేశ్ నిషేధ్ క్షేత్ర" (హిందూయేతరులకు ప్రవేశం నిషేధించబడిన ప్రాంతం) అని రాసి ఉన్న ఎరుపు రంగు బోర్డులను శుక్రవారం ఏర్పాటు చేసింది.

ఈ ప్రాంతం పవిత్రతను కాపాడటానికే ఈ నిర్ణయం తీసుకున్నామని గంగాసభ అధ్యక్షుడు నితిన్ గౌతమ్ తెలిపారు. బ్రిటిష్ కాలం నాటి 1916 హరిద్వార్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టాన్ని తాము అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ చట్టం ప్రకారం హర్ కీ పౌరీ ప్రాంతంలో హిందూయేతరులు ప్రవేశించడం, నివసించడం, ఆస్తులు కొనడం వంటివి నిషిద్ధమని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో కొందరు హిందూయేతరులు సనాతన ధర్మ విశ్వాసాలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్నారని, అందుకే ఈ నిబంధనలను కఠినంగా అమలు చేయాల్సి వస్తోందని అన్నారు. కొద్ది రోజుల క్రితం ఇద్దరు యువకులు అరబ్ షేక్‌ల వేషధారణలో ఇక్కడ వీడియో తీయడం కూడా ఈ నిర్ణయానికి ఒక కారణంగా తెలుస్తోంది.

ఈ విషయంపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. గంగాసభ ప్రతినిధులు, ఇతర మత పెద్దలతో చర్చిస్తున్నామని, అన్ని చట్టాలు, నిబంధనలను సమీక్షించిన తర్వాత ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని ఆయన తెలిపారు. అయితే, జిల్లా యంత్రాంగం గానీ, మున్సిపల్ అధికారులు గానీ ఈ విషయంలో ఎటువంటి తాజా ఉత్తర్వులు జారీ చేయలేదని, ప్రభుత్వ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నామని స్పష్టం చేశారు. రాబోయే 2027 అర్ధకుంభమేళా నాటికి హరిద్వార్‌లోని 105 ఘాట్‌లలో ఈ నిషేధాన్ని అమలు చేయాలని గంగాసభ ప్రభుత్వాన్ని కోరుతోంది.

# దోచుకో..దాచుకో..పంచుకో అనేలా కాంగ్రెస్ పాలన

మొదటిపేజీ తరువాయి

గురించి నీతులు చెప్పే వ్యక్తి, తన రాతలతో సమాజంలో విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు.ఒక పత్రికా అధినేతగా విశ్లేషణ చేసేటప్పుడు రెండు వైపుల వాదనలను పరిగణనలోకి తీసుకోవాలని, కానీ రాధాకృష్ణ కేవలం ఒక వర్గానికి కొమ్ముకాస్తూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని జగదీష్ రెడ్డి ఆరోపించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాధాకృష్ణకు దొరికిన "పాలేరు"గా అభివర్ణిస్తూ.. తన పాలేరు చేతిలో అధికారం ఉందని అహంకారంతో రాధాకృష్ణ పిచ్చిరాతలు రాస్తున్నారని విమర్శించారు. ఆయన ఎన్ని క్లీన్ షీట్లు ఇచ్చినా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజల అసహ్యం నుండి కాపాడలేరని స్పష్టం చేశారు.

గత పదేళ్లుగా , బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తర్వాత కూడా కేసీఆర్‌పై రాధాకృష్ణ నిరంతరం విషం కక్కుతున్నారని జగదీష్ రెడ్డి మండిపడ్డారు. ఉద్యమ సమయంలో మీరు ఎంత విషం చిమ్మినా, చంద్రబాబుతో కలిసి ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ ఎప్పుడూ కక్ష సాధింపులకు పాల్పడలేదని గుర్తు చేశారు. మీ ఆఫీసుపై దాడి జరిగినప్పుడు స్వయంగా కేసీఆరే వచ్చి పరామర్శించారని, కానీ ఇప్పుడు మీరు ఆ కృతజ్ఞత లేకుండా రోత రాతలు రాస్తున్నారని ధ్వజమెత్తారు.

రాధాకృష్ణ తన కథనాల్లో ఐఏఎస్ అధికారుల పేర్లు ప్రస్తావిస్తూ వారి పరువు తీస్తున్నారని జగదీష్ రెడ్డి ఆరోపించారు. ముఖ్యంగా ఒక మహిళా ఐఏఎస్ అధికారి ఆత్మహత్యకు ప్రయత్నించిందని ఏ ఆధారాలతో రాశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై ఐఏఎస్ అధికారుల సంఘం మౌనం వీడాలని, రాధాకృష్ణ రాసిన అబద్ధపు కథనాలపై విచారణ జరపాలని కోరాలని ఆయన సూచించారు.



బొగ్గు గనుల టెండర్ల రద్దు , ఇతర స్వార్థ ప్రయోజనాల కోసమే ఇలాంటి తప్పుడు కథనాలను రాధాకృష్ణ సృష్టిస్తున్నారని జగదీష్ రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంలో ఉన్న అసలు నిజాలను వెలికితీయడానికి ఏసీబీ (ACB) లేదా ప్రత్యేక విచారణ బృందం (SIT) తో దర్యాప్తు చేయించాలని డిజీపీని డిమాండ్ చేశారు."నిరంతరం నీతులు వల్లించే రాధాకృష్ణ.. లోపల మాత్రం కుళ్లును నింపుకున్నారు" అని జగదీష్ రెడ్డి వ్యాఖ్యానించారు. మీడియా ముసుగులో జరుగుతున్న ఈ రాజకీయ బ్రోకరిజం వల్ల ఎన్నో కుటుంబాలు క్షోభకు గురవుతున్నాయని, ప్రజలు ఇలాంటి రాతలను అసహ్యించుకుంటున్నారని ఆయన హెచ్చరించారు.

# టార్గెట్ ట్రాఫిక్..!

- యువ ఐపీఎస్‌లకు కీలక బాధ్యతలు
- ట్రాఫిక్ సమస్యలకు క్షేత్రస్థాయి పరిష్కారం
- 'ఫ్యూచర్ సిటీ' కమిషనరేట్‌పై ఫోకస్
- అక్రమాలపై విజిలెన్స్ బలోపేతం



హైదరాబాద్, (ప్రజాస్వరం):

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఐపిఎస్ అధికారుల బదిలీలు చేపట్టారు. శనివారం వెలువడిన ఉత్తర్వుల్లో ముఖ్యమంత్రి ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. నగరవాసులను ఏళ్ల తరబడి వేధిస్తున్న ట్రాఫిక్ చిక్కులకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేసే యువ ఐపిఎస్ అధికారులను ప్రభుత్వం రంగంలోకి దించింది. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి సైబర్ నేరాలను, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాదకద్రవ్యాల సరఫరాను ఉక్కుపాదంతో అణచివేయాలని ముఖ్యమంత్రి పోలీసు అధికారులకు సూచించారు. ప్రస్తుతం, ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి పెట్టారు. ఆ దిశగా యువ ఐపిఎస్ అధికారులకు ఆ బాధ్యతలను అప్పగించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లతో పాటు కొత్తగా రూపుదిద్దుకుంటున్న 'ఫ్యూచర్ సిటీ' పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ వ్యవస్థను బలోపేతం చేయడం ఈ బదిలీల ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. జిల్లాల్లో అదనపు ఎస్పీలుగా సమర్థవంతంగా పనిచేస్తున్న యువ అధికారులను ఎంపిక చేసి, వారికి నగరంలో ట్రాఫిక్ డిసిపిలుగా పోస్టింగులు ఇచ్చారు.

ఈ బదిలీల్లో భాగంగా కొత్తగూడెం ఆపరేషన్స్ అదనపు ఎస్పీగా ఉన్న అవినాష్ కుమార్ ను హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపి 1 (ఖైరతాబాద్, సికింద్రాబాద్ జోన్లు) గానూ, ఉట్నూరు అదనపు ఎస్పీగా ఉన్న కాజల్ ను హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపి 2 (గోల్కొండ, జూబ్లీహిల్స్ జోన్లు) గానూ నియమించారు. అదేవిధంగా జగిత్యాల అదనపు ఎస్పీ ఎస్. శేషాద్రిని రెడ్డిని సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి 2 (కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లు) బాధ్యతల్లోకి తీసుకురాగా, భువనగిరి అదనపు ఎస్పీ కనకాల రాహుల్ రెడ్డికి మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ డిసిపి 1 బాధ్యతలు అప్పగించారు. ములుగు జిల్లా ఆపరేషన్స్ అదనపు ఎస్పీగా పనిచేస్తున్న శివం ఉపాధ్యాయను ప్రతిష్ఠాత్మక 'ఫ్యూచర్ సిటీ' కమిషనరేట్ ట్రాఫిక్ డిసిపిగా నియమించడం విశేషం.

రైల్వేస్ డిఐజి హోదాలో ఉన్న జి. చందనా దీప్తిని ఫ్యూచర్ సిటీ అడ్మిన్ , ట్రాఫిక్ అదనపు సీపీగా నియమించగా, హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపిగా ఉన్న బికే రాహుల్ హెగ్దేను అదే కమిషనరేట్‌లో ట్రాఫిక్ డిసిపి 3 (చార్మినార్, రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్లు) గాను, సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపిగా ఉన్న జి. రంజన్ రతన్ కుమార్ ను అక్కడే ట్రాఫిక్ డిసిపి 1 (శేర్లింగంపల్లి జోన్) గాను ప్రభుత్వం బదిలీ చేసింది. అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా వంటి అక్రమాలను అడ్డుకునేందుకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్‌లో డిఐజి గా అభిషేక్ మహంతిని నియమించారు. తద్వారా సహజ వనరుల లూటీని అరికట్టడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా కఠిన చర్యలు చేపట్టనున్నారు. మొత్తంగా చూస్తే, తాజా ఐపిఎస్ అధికారుల బదిలీల్లో అటు అనుభవానికి, ఇటు యువత ఉత్సాహానికి సమ ప్రాధాన్యం కల్పిస్తూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశమైంది.

# కట్టు కథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదు

మొదటిపేజీ తరువాయి

స్పష్టం చేశారు.

ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. నైనీ కోల్ బ్లాక్ టెండర్ ప్రక్రియలో తన పాత్ర ఉందంటూ ఒక తెలుగు టీవీ ఛానెల్, పత్రికలో వచ్చిన కథనాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఇలాంటి కట్టుకథలు ప్రచురించారని ఆరోపించారు. ఇంకా ఎవరూ పాల్గొనని టెండర్ విషయంలో తమను ఎలా నిందిస్తారని కంపెనీ యాజమాన్యం తన దృష్టికి తెచ్చిందని వివరించారు. టెండర్ నిబంధనలను రూపొందించేది సింగరేణి యాజమాన్యమే తప్ప మంత్రి కాదన్న కనీస అవగాహన కూడా లేకుండా కథనాలు రాశారని విమర్శించారు.

కాగా, ఒడిశాలోని నైనీ బొగ్గు గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ దాదాపు దశాబ్దం క్రితం సింగరేణికి కేటాయించింది. గతేడాది ఏప్రిల్‌లో ఈ గనిలో బొగ్గు ఉత్పత్తిని భట్టి విక్రమార్క ప్రారంభించారు. సింగరేణి చరిత్రలో తెలంగాణ వెలుపల ఉత్పత్తి ప్రారంభించిన తొలి గని ఇదే కావడం గమనార్హం.

# గజ్వేల్ మున్సిపాలిటీలో తప్పుల తడాకగా ఓటరు లిస్ట్...

- **6 వార్డులో ఉన్న వ్యక్తి కి 2వ వార్డు లో ఓటు రావడం విడురాం...**
- **మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నేతలు**

**గజ్వేల్ జనవరి 18 (ప్రజాస్వరం):**

గజ్వేల్ మున్సిపాలిటిని ఓటర్ల విభజన, నమోదు అనేక అవకతవకలు జరిగాయని,2026 లో బిజెపి కైవసం చేసుకుంటుందనే భయంతోనే కొంత మంది నేతలు మున్సిపల్ కమిషనర్ తో కలిసి బీజేపీ నేతలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆ పార్టీ నేత కమ్మరి శ్రీను ఆరోపించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్లో బీజేపీ నేత కమ్మరి శ్రీను మీడియా సమావేశం నిర్వహించారు.నా భార్య ఓటును గజ్వేల్ మున్సిపల్ ఓటర్ జాబితాలో నమోదు కోసం నెల కిందట అప్లికేషన్ పెట్టుకున్న కొంత మంది నేతలు,మున్సిపల్ కమిషనర్ చేర్చలేదని ఆయన అన్నారు. కమిషనర్ ను ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెపుతున్నారని శ్రీను పేర్కొన్నారు. అంతేకాక నేను నాన్ లోకల్ అని మరి కేసీఆర్ గజ్వేల్లో పుట్టి పెరిగాడ అని ఆయన ప్రశ్నించారు. గజ్వేల్లో బీజేపీ రాజకీయం ఎలా ఉంటుందో చూపిస్తాం అని తనకు జరిగిన అన్యాయం కోసం కోర్టును ఆశ్రయిస్తామని శ్రీను తెలిపారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ మాట్లాడుతూ అంబేద్కర్ కోరినట్లుగా బహుజనులను న్యాయం జరగలేదన్నారు. గజ్వేల్లో బీజేపీ బలపడుతుందని అనే నెపంతోనే శ్రీను కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కోర్టును ఆశ్రయించి న్యాయం సాధిస్తాం అని రవీందర్ ధీమా వ్యక్తం చేశారు.





# రుద్రారంలో సంక్రాంతి సంబరాలకు క్రీడా కళ తెచ్చిన విష్ణు సేన సేవ సమితి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

- **సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విష్ణు సేన సేవ సమితి ఆధ్వర్యంలో,సమితి కన్వీనర్ గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్**

**షాబాద్,జనవరి 18(ప్రజాస్వరం):**





రుద్రారం గ్రామంలో ఘనంగా జరిగింది. పండుగ వాతావరణానికి క్రీడా ఉత్సాహాన్ని జోడిస్తూ ఈ టోర్నమెంట్ గ్రామమంతా క్రీడా సందడితో మార్మోగింది. ఈ టోర్నమెంట్‌కు వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన క్రీడాకారులు, గ్రామ పెద్దలు, యువత, గ్రామ స్నేహితులకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, ఆరోగ్యకరమైన పోటీ భావనను అలవర్చడం, ఐక్యతను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నిర్వాహకుడిగా గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి (విష్ణు సేన సేవ సమితి కన్వీనర్, రుద్రారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమన్వయకర్త) టోర్నమెంట్‌ను సమర్థవంతంగా ముందుకు నడిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ యువతకు ఎల్లవేళలా ప్రోత్సాహం అందించడంతో పాటు గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహాయాన్ని నిరంతరం అందిస్తానని స్పష్టం చేశారు. “గ్రామీణ యువత క్రీడల వైపు అడుగులు వేస్తే ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతాయి. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు తరచూ నిర్వహించాల్సిన అవసరం ఉంది” అని ఆయన తెలిపారు. అలాగే రుద్రారం గ్రామ మాజీ సర్పంచ్ బండ స్వర్ణలత - సతీష్ కుమార్ గారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోతుగల్ గ్రామ సర్పంచ్ పామన నర్సింలు ఉప సర్పంచ్ రాజు భార్గవ్. రుద్రారం గ్రామం మాజీ సర్పంచ్ బండ స్వర్ణలత సతీష్ కుమార్ . రమేష్ బండ నర్సిములు జనార్దన్. అజయ్. అజీమ్. ప్రవీణ్ కుమార్. దయాకర్. మాణిక్యం హాజరై క్రీడాకారులను అభినందించి, నిర్వాహకులను ప్రశంసించారు. తదితర గ్రామ నాయకులు, పెద్దలు పాల్గొని ఆటగాళ్లకు ఉత్సాహం అందించారు. టోర్నమెంట్‌లో జరిగిన మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగగా, ఫైనల్ మ్యాచ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. కఠినమైన పోటీ అనంతరం విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు ప్రదానం చేశారు.

- ☐ ఫస్ట్ ప్రైజ్ విన్నర్: శ్రీనివాస్ రెడ్డి - రూ.10,000/ నగదు బహుమతి
- ☐ సెకండ్ ప్రైజ్ విన్నర్: పవన్ ముదిరాజ్ - రూ.5,000/నగదు బహుమతి

# ద్రోహ బుద్ధి అనేది రేవంత్ రెడ్డి డీఎన్ఏలోనే ఉంది



**మొదటిపేజీ తరువాయి**

ఎక్కుపెట్టిన తెలంగాణ ద్రోహి రేవంత్. చంద్రబాబు తరపున ఎమ్మెల్యేలను కొనేందుకు నోట్ల బ్యాగులు మోస్తూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయిన 'ఓటుకు నోటు' దొంగ, ప్రజాస్వామ్య ద్రోహి రేవంత్ అని హరీష్ రావు అన్నారు.
ఎన్టీఆర్ జన్మపర్యంతం ద్వేషించిన కాంగ్రెస్ లో చేరి, నమ్మిన పార్టీకి, నాయకుడికి వెన్నుపోటు పొడిచిన టీడీపీ ద్రోహి. సీఎం పదవి అనుభవిస్తూనే, కేంద్రంలోని బీజేపీతో చీకటి స్నేహాలు చేస్తూ సోనియా గాంధీని, రాహుల్ గాంధీని వంచిస్తున్ కాంగ్రెస్ ద్రోహి రేవంత్. కంచె చేను మేసినట్టు తానే ముఖ్యమంత్రి అయి వుండీ, రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగేలా బనకచర్ల లాంటి ప్రాజెక్టులకు కోసం పొరుగు రాష్ట్ర ప్రయోజనాలకు పని చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ద్రోహి రేవంత్. అవినీతి దాహం, ప్రజా ద్రోహం వెరసి రేవంత్ రెడ్డి అన్నారు.

**బీజేపీ, టీడీపీ కూటమికి మేలు చేసేలా రేవంత్ వ్యవహారశైలి..**

దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బీజేపీ సర్కార్‌ను వ్యతిరేకిస్తూ ఉంటే.. రేవంత్ మాత్రం బీజేపీ ప్రభుత్వాన్ని భుజాన మోస్తున్నటీడీపీపై బహిరంగంగా అభిమానం కురిపించడం వెనుక మతలబు ఏంటి..? కాంగ్రెస్ శత్రువులైన బీజేపీ, టీడీపీ కూటమికి మేలు చేసేలా రేవంత్ వ్యవహారశైలి ఉంది. పగలు రాహుల్ గాంధీ జపం.. రాత్రి బీజేపీ, టీడీపీ దోస్తీ.. రేవంత్ రాజకీయ యాత్ర మొత్తం గురువు చంద్రబాబు కనుసన్నలలోనే సాగుతున్నది. సోనియా గాంధీ ఇచ్చిన సీఎం పదవిని అనుభవిస్తూ.. కాంగ్రెస్ సిద్ధాంతాలకు తూట్లు పొడుస్తూ కమలం చెంతన, కమలానికి కాపు కాస్తున్నబాబు చెంతన చేరడం రేవంత్ ద్రోహబుద్ధికి పరాకాష్ట అని హరీష్ రావు మండిపడ్డారు.
ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ జెండా దిమ్మెలను కూల్చాలని, ఒక ముఖ్యమంత్రి బహిరంగంగా పిలుపునివ్వడం అంటే.. అది రాష్ట్రంలో శాంతిభద్రతలను ప్రత్యక్షంగా దెబ్బతీయడమే. ఇది నేరాన్ని ప్రోత్సహించడం కాదా..? శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు బాధ్యత ఎటు పోయింది? సాక్షాత్తూ ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి, శాంతి భద్రతలను కాపాడే హోమ్ శాఖను నిర్వహిస్తున్న వ్యక్తి ఇంత బహిరంగంగా నేర చర్యలను, విద్వేషాలను రెచ్చగొడుతుంటే రాష్ట్ర డీజీపీ గారు ఎందుకు మౌనంగా ఉన్నారు? చట్టం అందరికీ ఒక్కటేనని నిరూపించే ధైర్యం పోలీస్ శాఖకు ఉందా..? అని హరీష్ రావు అడిగారు. రాజకీయంగా ఎదుర్కోలేక భౌతిక దాడులకు, ఆస్తుల ధ్వంసానికి సీఎం పిలుపునివ్వడం రేవంత్ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు హరీష్ రావు. ఇలాంటి చర్యలతో తెలంగాణలో అరాచకాన్ని సృష్టించాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. బీఆర్ఎస్ దిమ్మెలు కూలగొడితే రేవంత్ దిమ్మతిరిగేలా బదులిస్తాం, ప్రజాస్వరంలో ప్రజల చేతనే గుణపాఠం నేర్పుతామన్నారు. తెలంగాణ డీజీపీ ఈ హింసను ప్రేరేపించే సీఎం వ్యాఖ్యలపై మీరు తీసుకునే చర్యలేమిటి..? రాష్ట్రంలో రాజ్యాంగం అమలవుతోందా..? లేక రేవంత్ రాజ్యాంగం నడుస్తోందా? అని హరీష్ రావు ప్రశ్నించారు.



# జవహర్ నగర్ బీసీ ఐక్యవేదిక క్యాలెండర్ ఆవిష్కరణ

**జవహర్ నగర్, జనవరి18,(ప్రజాస్వరం):**

జవహర్ నగర్ బీసీల ఐక్యవేదిక నూతన సంవత్సర క్యాలెండర్ ను బిసి జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ కుల సంఘాల చైర్మన్ కుందారం గణేష్ చారి ఆవిష్కరించారు. ఆదివారం జవహర్ నగర్ బాలాజీ నగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జవహర్ నగర్ బీసీ జేఏసీ అధ్యక్షుడు సోమచారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జవహర్ నగర్ లో ఉన్న రెండు డివిజన్లను బీసీలకే కేటాయించాలని ఒకవేళ కేటాయించకపోతే రాష్ట్ర ప్రభుత్వంపై యుద్ధాన్ని ప్రకటిస్తామని బీసీ లందరూ ఐక్యంగా ఉన్నామని క్యాలెండర్ ద్వారా అర్థమవుతుందని తెలిపారు. రాష్ట్ర బీసీ కుల సంఘాల చైర్మన్ కుందారం గణేష్ చారి మాట్లాడుతూ, జవహర్ నగర్ లో కనివిని ఎరుగని రీతిలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఆవిష్కరించాలని అన్నారు. జవహర్ నగర్ తొలి మేయర్ మేకల కావ్య మాట్లాడుతూ.. కులాలు ఏవైనా ఉండొచ్చు కానీ బీసీ బిడ్డలుగా అందరం కలిసి ఉండాలని ఆ ఆశయంతోటే రాజ్యాధికారం సాధించుకోవాలని తెలిపారు. బీసీ ఐక్యవేదిక గౌరవ సలహాదారులు మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ మాట్లాడుతూ బీసీ జేఏసీ బీసీల హక్కుల కొరకు రిజర్వేషన్ల కొరకు ఏ పిలుపునిచ్చిన జవహర్ నగర్ నుంచి మద్దతుగా పాల్గొంటామని అంతేకాకుండా జవహర్ నగర్ లో జ్యోతిరావు పూలే విగ్రహానికి అందరూ నడుంబించాలని నా వంతుగా ఆ విగ్రహానికి 50వేల రూపాయలు విరాళం అందిస్తానని అన్నారు. మరియు విశ్వబ్రాహ్మణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు భాష పల్లి రమేష్ చారి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే విగ్రహానికి లక్ష 50 వేల రూపాయలను విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు.అలాగే రంగుల శంకర్ నేత తన వంతుగా విగ్రహానికి 50 వేల రూపాయలు అందజేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు తాటికొండ శ్రీరాములు చారి ,కారింగుల రాజు గౌడ్,కొండల్ ముదిరాజ్, పిన్నోజు సుధాకర్ చారి, సోమనరసింహ ముదిరాజ్, ఉపాధ్యక్షులు గొడుగు వేణు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి శని గారం నరసింహ,కోశాధికారి రేగోటి సురేష్ నేత,ఉపాధ్యక్షులు బండకింది ప్రసాద్ గౌడ్, ఉపాధ్యక్షులు రాజు యాదవ్, మారోజు రమేష్ బాబు,నర్రా మహేష్, కర్నే సురేందర్,పల్లె కృష్ణ గౌడ్,కార్యదర్శులు పాక దేవేందర్, కానోజు యాక చారి, ప్రచార కార్యదర్శి వెంకటాచారి, ఏ రాజు యాదవ్,అశోక్ యాదవ్,ఆంజనేయ చారి, వల్లెపు మల్లేష్, కానోజు రమేష్ చారి,కర్ణ గంటి పుల్లయ్య చారి, ప్రచార కార్యదర్శి రాం బ్రహ్మచారి ,ఊల్లంగుల గాలయ్య, బీతోజు రామాచారి వివిధ కాలనీలా బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోపరాజుపల్లి పోస్ట్ ఆఫీస్ ఎత్తివేతకు యత్నం ఉద్యమం తప్పదని హెచ్చరించిన స్థానికులు

- **సంగిశెట్టి దేవదాస్**

**వలిగొండ జనవరి 18(ప్రజాస్వరం):**



వలిగొండ మండలం పరిధిలోని గోపరాజుపల్లి లో ఉన్న పోస్ట్ ఆఫీస్ ఎత్తివేసేందుకు అధికారులు నిర్ణయించడం పట్ల వలిగొండ మాల మహానాడు నాయకులు సంగిశెట్టి దేవదాసు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు .ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని తీసుకోకపోతే భారీ ఉద్యమము చేపట్టక తప్పదని హెచ్చరించారు . దాదాపు 40 సంవత్సరాల నుండి గ్రామంలో కొనసాగుతున్న పోస్ట్ ఆఫీస్. ఈ పోస్ట్ ఆఫీస్ లో అనేకమంది ఖాతాదారులు ఉన్నారు. ముఖ్యంగా ఉద్యోగులు వృద్ధులు వికలాంగులు పెన్షన్లు పొందేందుకు ఈ కార్యాలయం పై పూర్తిగా ఆధారపడి ఉన్నారని దేవదాసు అన్నారు. గోపరాజు పల్లి గ్రామం నుండి ఇప్పుడు కొత్తగా పోస్ట్ ఆఫీస్ ను ఇక్కడ నుండి ఎత్తివేయడానికి కుట్రలు చేయడం ఏమిటని ప్రశ్నించారు .ప్రజలకు కీలకమైన ఈ పోస్ట్ ఆఫీస్ ను యధావిధిగా కొనసాగాలని తక్షణమే పరిష్కారం చూపాలని అధికారులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు ఉద్యమం చేపడతారని గ్రామ ప్రజలు హెచ్చరించారు.అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ములుగు మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు ఎన్నిక...

- **మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా కొన్యాల బాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా అక్బర్ ఎన్నిక**

**గజ్వేల్ జనవరి 18 (ప్రజాస్వరం):**

సర్పంచ్ ఫోరం ములుగు మండల అధ్యక్షుడిగా క్షిర సాగర్ గ్రామ సర్పంచ్ కొన్యాల బాల్ రెడ్డి ఆదివారం ఎన్నికయ్యారు. మండల అభివృద్ధి గ్రామాల పురోభివృద్ధి, ప్రజల సంక్షేమం మంచి పరిపాలన సాధ్యమయ్యే విధంగా సమిష్టి కృషిని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఫోరం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కొన్యాల బాల్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడిగా ఎన్నికైనందున బాధ్యత మరింత పెరిగిందని, అందరి సహకారంతో మండల పరిధిలోని గ్రామాలు అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. అదే విధంగా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడిగా బస్వాపూర్ సర్పంచ్ అక్బర్ ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థాయి సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన మండల సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు అక్బర్ అన్నారు.



# కొంతన్ పల్లి లో క్రికెట్ విజేతలకు ట్రోఫి అందజేత

**తూప్రాన్ జనవరి 18 (ప్రజా స్వరం)**
**పూర్ణరాజు గౌడ్ ప్రతినిధి**

శివ్వంపేట మండలం కొంతాన్‌పల్లి గ్రామంలో గ్రామ స్థాయి క్రికెట్ పోటీలు ఘనంగా నిర్వహించారు శివ్వం పేట్ మండలంలోని కొంతాన్‌పల్లి గ్రామంలో నేడు గ్రామ సర్పంచ్ శ్రీమతి శ్రీ చింతల విజయ వెంకట్రామిరెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రామ యువకుల కోసం గ్రామ స్థాయి క్రికెట్ పోటీలు ఘనంగా నిర్వహించారు ఈ పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. పోటీలు ముగిసిన అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

విజేతల వివరాలు:
ప్రథమ విజేతకు టోపీతో పాటు ₹5,000 నగదు బహుమతి*అందజేశారు
ద్వితీయ విజేత: టోపీతో పాటు ₹3,000 నగదు
తృతీయ విజేత: ట్రోఫీతో పాటు ₹1,000 నగదు బహుమతి
చతుర్థ విజేత ట్రోఫీతో పాటు 1,000 నగద్ బహుమతి*
పంచమ విజేత ట్రోఫీతో పాటు ₹1,000 నగదు బహుమతి*

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆకుల నవీన్, PACS CEO గొల్ల మధు యాదవ్, గొల్ల యాదగిరి, గుణాల రాములు గౌడ్, టేకులపల్లి రవీందర్ రెడ్డి, గొల్ల యాదగిరి, కుల్ల వెంకటేష్‌తో పాటు గ్రామ నాయకులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పాల్గొన్న వారు పేర్కొన్నారు.





## సంగమేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పట్లోల అనుపమ సంజీవరెడ్డి..

**నారాయణఖేడ్, జనవరి 18 ( ప్రజా స్వరం )**

దంపతులు. మానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో అతిపురతనమైన ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ శ్రీ సంగమేశ్వర దేవస్థానంలో మాఘ అమావాస్య మంజీర నదీ పుణ్య స్నానాల కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోల అనుపమ సంజీవరెడ్డి దంపతులు, పాల్గొని ప్రత్యేక పూజ అభిషేకం హోమ గంగా హారతి కార్యక్రమలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని వారు కోరుకున్నాట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోరంచ గ్రామ పెద్దలు మరియు ప్రజలు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సికింద్లాపూర్ లో ఎమ్మెల్యే సునీతాలక్ష్మా రెడ్డి ప్రత్యేక పూజలు

**శివ్వంపేట, జనవరి, 18**
**( ప్రజా స్వరం ప్రతినిధి శ్రీకాంత్ ) :**

శివంపేట మండలంలోని సికింద్రాబాద్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణ గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ, నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో చేరిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు..

**తూప్రాన్ జనవరి 18( ప్రజా స్వరం)**
**పూర్ణరాజు గౌడ్ ప్రతినిధి**

తూప్రాన్ మండలం వెంకటరత్నాపూర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట రత్నపూర్ కు చెందిన నాగులపల్లి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో నరేష్ యాదవ్, ప్రశాంత్ యాదవ్, కుమార్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు



## మల్కాపూర్ లో స్వచ్ఛా భరత్

**తూప్రాన్ జనవరి 18 (ప్రజా స్వరం)**
**పూర్ణరాజు గౌడ్ ప్రతినిధి**

తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 384 వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని రాక్ గార్డెన్ లో చేపట్టారు. చెత్తాచెదారంతోపాటు పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ ను ఏరివేసి చీపురులతో శుభ్రపరిచారు. ప్రతి ఆదివారం గ్రామంలో స్వచ్ఛభారత్ లో భాగంగా రెండు గంటలపాటు శ్రమదానం చేస్తున్నట్లు సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లెపాటి స్వామి, వార్డు సభ్యులు, జిన్న కృష్ణ, పిట్ల వేణు,సరిత పరమేష్ ,మేకిన్ యువత, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# క్రీడా స్ఫూర్తితో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి.

- **విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్..**

**గజ్వేల్ జనవరి 18 (ప్రజాస్వరం):**

అహ్మదీపూర్ గ్రామంలో పది రోజుల నుండి ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ గెలుపొందిన విజేతలకు సర్పంచ్ బ్యాగారి ప్రభాకర్ , మాజీ రైతుబందు సమితి అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి లతో కలిసి బహుమతులు అందచేశారు.ఇందులో భాగంగా ఫైనల్లో తొగుట మండల్ వెంకట్రావుపెట్ గ్రామాము మొదటి విజేతగా నిలవగా రన్నర్ గా (ద్వితీయ) అహ్మదీపూర్ గ్రామం నిలిచింది. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా గజ్వేల్ జట్టుకు చెందిన జశ్వంత్ కు దక్కింది. ఈ సందర్భంగా వారికి టోర్నమెంట్ ట్రోఫీ అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఆటలు ఆడాలి ఉన్నతంగా ఎదగాలని అన్నారు. ఇంత ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రికెట్ పోటీలు నిర్వహించిన గ్రామ యువ క్రీడాకారులకు, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. గెలుపోటములు సహజం అని గెలిచిన వారు మరింత రెట్టింపు ఉత్సహంతో ముందుకు పోవాలని ఒడినవారు ఏమాత్రం కృంగి పోవద్దని సూచించారు. యువత క్రీడల వైపు ఆకర్షితులైతే శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతలో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం ద్వారా క్రీడాకారులు వెలుగులోకి వస్తారని అన్నారు.ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని అన్నారు. ఆటలు దూరమై అన్ని పోనే అన్నట్టుగా మారిపోయిన ఈరోజుల్లో చేడు వ్యవసనాలకు , మత్తు పదార్థాలకు ,గంజాయి,డ్రగ్స్, బెట్టింగుల



బారిన పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో యువత తీరు మారాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో ఇటువంటి కార్యక్రమలకు మా సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సహకారాన్ని గ్రామ పంచాయితీ పాలక వర్గానికి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మరియు మిత్ర బృందానికి, అందచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, స్థానిక ప్రజాప్రతినిధులు కొత్తపల్లి వెంకట్, ఎర్ర రాజు, క్యామిద్రి రాములు, సంపత్ రెడ్డి, మహిపల్ రెడ్డి, సిద్ధోళ్ల రాములు,మరియు సంపత్, అశోక్, స్వామి, నరేష్, నిర్వాహకులు, డప్పు ప్రశాంత్, sp కరుణాకర్, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

- **బీరంగూడ నందమూరి యువసేన ఆధ్వర్యంలో నివాళులు**


**అమీన్ పూర్, జనవరి 18(ప్రజా స్వరం)**

తెలుగు ప్రజల హక్కుల కోసం, వారి గౌరవం కోసం పోరాడిన మహానుభావుడిగా ఎన్టీఆర్ పేరు చరిత్రలో నిలిచిపోయింది. తెలుగు స్వాభిమానాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూ సేవలు అందించారు. కళారంగంలో శ్రేష్ఠ నటుడిగా ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు . ప్రజల ప్రేమాభిమానాలే ఆయనను రాజకీయ రంగంలోకి నడిపించాయి. తెలుగు వృద్ధి, అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకుని పని చేసిన ఎన్టీఆర్ నిర్ణయాలు, ఆలోచనలు ఇప్పటికీ గుర్తుంచుకుంటున్నారు. తెలుగు సంస్కృతి, విలువలు, సంప్రదాయాలను కాపాడేందుకు ఎన్టీఆర్ చేసిన కృషి అపారమని భావిస్తున్నారని బీరంగూడ నందమూరి యువసేన సభ్యులు తెలిపారు.

## నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ....

**మెదక్ జనవరి 18 (ప్రజా స్వరం)**


గ్రోస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మెదక్ పట్టణంలో 32 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ చర్చ్ కోశాధికారి గంట సంపత్ ముఖ్య అతిథిగా విచ్చేసి పంపిణీ నిరుపేదలకు చేశారు. ప్రతి నెలా ఎలాంటి సేవ కార్యక్రమాలు చేస్తున్నట్టు గ్రోస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు జాయ్ ముర్రే తెలిపారు. ఈ కార్యక్రమంలో చెర్రీ, తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరిక..

**తూప్రాన్ జనవరి 18 (ప్రజాస్వరం)**
**పూర్ణ రాజు గౌడ్ ప్రతినిధి**

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని రెండో వ వార్డులో భారీగా బిజెపి కార్యకర్తలు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఎలక్షన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రెండో వార్డ్ అయిన తాత పాపని పల్లి టప్ప బాలేష్ఆధ్వర్యం లో వార్డు యువకులు భాను ప్రకాష్ ప్రశాంత్ స్వర్గం చందు ఎక్కిళ్ళు చిన్న వెంకటేష్ గుండా లింగం రాములు నర్సింలు కర్రి దుర్గా స్వామి చాకలి నాగరాజు స్వర్గం రాజు కోమటి రాజు రచ్చ రాము తదితరులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో నాచారం ఆలయ చైర్మన్ రవీందర్ గుప్తా మామిండ్ల కృష్ణ నాగరాజ్ గౌడ్ దీపక్ రెడ్డి కోడిపాక నారాయణ గుప్తా దుర్గం నాగేష్ తుమ్మెట శ్రీనివాస్ యాదవ్ భగవాన్ రెడ్డి రోడ్ల సత్తా గౌడ్ పోతురాజు కృష్ణ స్వర్గం నర్సింలు బీర్ల నర్సింలు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## స్వయంభూ లింగాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ జనవరి 18 ( ప్రజా స్వరం )**

పెద్ద శంకరంపేట మండలం మల్కాపూర్ గ్రామం లోని మల్లెషుని గుట్ట గుడిలో సయంబు లింగంను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాలరెడ్డి ఆయనతో పాటు సురేష్ గౌడ్, భూత్కూరి సుభాష్, నర్సింహా చారి, రమేష్ సెట్, అమర్, నర్సింలు సెట్, సర్పంచ్ లు కోణం అంజయ్య, వీరోజిపల్లి కృష్ణ, అశోక్, యదులుస్సేన్, ప్రతాప్, శంకర్, హనుమంత్, రవీందర్, చిన్న ప్రవీణ్, మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరు కలిసి మాఘా అమావాస్య సందర్భంగా మల్కాపూర్ గ్రామంలో స్నానాలుఆచరించి, ప్రత్యేక పూజలు నిర్వహించరు.



## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి

**బొల్లారం, జనవరి 18(ప్రజా స్వరం)**

కారణజన్ముడు, యుగపురుషుడు, పేదల పెన్నిధిగా పేరుగాంచిన నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి ఆ మహనీయుడి విగ్రహానికి ఘన నివాళులర్పించారు.బొల్లారం 272వ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ఈ సందర్భంగా అ మహనీయుడు ఎన్టీఆర్ సేవలను గుండ్ల మహేందర్ రెడ్డి స్మరించుకున్నారు.సినీ వినీలాకాశంలో ధ్రువతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడిగా నిలిచిన 'అన్న' ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడని మహేందర్ రెడ్డి కొనియాడారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన మనందరికీ ప్రాతఃస్మరణీయుడని పేర్కొన్నారు.కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతులకు విద్యుత్, మండల వ్యవస్థ ద్వారా స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, సాగునీరు, తాగునీటి ప్రాజెక్టులు వంటి అనితరసాధ్యమైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ఎన్టీఆర్ చరిత్ర గతినే మార్చారని మహేందర్ రెడ్డి గుర్తు చేశారు. ఆయన వేసిన బాటే మనందరికీ ఆదర్శమని పేర్కొంటూ, మరొక్కమారు 'అన్న' ఎన్టీఆర్ కు స్మృత్యంజలి ఘటిస్తున్నట్లు గుండ్లమహేంద రెడ్డి తన సందేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో వీర చారి దమయ్య నాయుడు సందీప్ రెడ్డి ప్రభు జగదీష్ దినేష్ భవాని ప్రవీణ్ వర్మ హరీష్ సిద్ధు తదితరులు పాల్గొన్నారు..



## మున్సిపాలిటిలో బిఆర్ఎస్ పార్టీదే విజయం...గోలి సంతోష్

- **2 వ వార్డు కౌన్సిలర్ బరిలో గోలి మమత సంతోష్**

**గజ్వేల్ జనవరి 18 (ప్రజాస్వరం):**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో బిఆర్ఎస్ పార్టీదే విజయం అని ధీమా వ్యక్తం చేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 2 వ లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా గోలి మమత సంతోష్ కౌన్సిలర్ గా పోటీ చేయడానికి మీ ముందుకు వస్తున్నాను నన్ను మీరు ఆదరించి గెలిపించుకుంటే మీకు సేవ చేయడానికి నేను అన్ని విధాలుగా మీకు సహాయ సహకారాలు రెండవ వార్డు అభివృద్ధికి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మీ వెన్నంటే ఉండి మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని,ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.


# మున్సిపల్ 'నగారా'.. హస్తం జోరు!

- పాలేరులో మారుతున్న సమీకరణాలు.. కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నేతల వలస
- మంత్రి పొంగులేటి సమక్షంలో చేరిన గుర్రాలపాడు నేత బుర్ర మహేష్

**ఖమ్మం,జనవరి 18 (ప్రజాస్వరం):**

జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగక ముందే రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఏదులాపురం మున్సిపాలిటీపై పట్టు సాధించడమే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. ప్రభుత్వ ప్రజారంజక పాలన, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కీలక నేతలు హస్తం గూటికి చేరుతుండటంతో నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు శరవేగంగా మారుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం ఖమ్మంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో జరిగిన చేరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

ఆపరేషన్ ఆకర్ష్.. లక్ష్యం ఏదులాపురమే! రాబోయే ఎన్నికల్లో ఏదులాపురం మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే ధ్యేయంగా మంత్రి పొంగులేటి వ్యూహరచన చేస్తున్నారు. ఇందులో భాగంగా గుర్రాలపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కీలక నేత బుర్ర మహేష్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. క్షేత్రస్థాయిలో పట్టున్న నాయకులు పార్టీలోకి రావడం మున్సిపల్ పోరులో కాంగ్రెస్ విజయానికి బాటలు వేస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "ప్రజా



సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పాలనలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నాం" అని పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ లబ్ధిని ప్రతి గడపకూ చేరవేసే బాధ్యత కార్యకర్తలపైనే ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు బొల్లం వెంకన్న,కొర్ని సీతారాములు, తీగల శివ,దుంపల నాగరాజు, బొబ్బల రాంబాబు,సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## వలిగొండలో పులి సంచారం రాత్రి బయటకు వెళ్ళవద్దు

**వలిగొండ,జనవరి 18(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ గుట్ట మీద పులి సంచరిస్తున్న డ్రోన్ ఫోటో నిర్ధారణ కావడంతో వ్యవసాయ బావుల వద్ద ఉన్న పశువులు, జీవాలను ఇంటికి తెచ్చుకోవాలని వలిగొండ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. వ్యవసాయ బావుల వద్దకు ఒంటరిగా వెళ్లవద్దని, రాత్రి వేళలో ద్విచక్ర వాహనాలపై, సైకిళ్లపై ప్రయాణించవద్దని హెచ్చరించారు.

## కొండాపూర్ వడ్డెర సంఘం గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నిక.

- అధ్యక్షులుగా అల్లేపు కొమురయ్య.

**చిగురుమామిడి,జనవరి 18(ప్రజాస్వరం):**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో తెలంగాణ వడ్డెర జన చైతన్య సంక్షేమ సంఘం గ్రామ శాఖ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అల్లేపు కొమురయ్య,ఉపాధ్యక్షులుగా పల్లపు సుధాకర్,కోశాధికారిగా బత్తుల కళ్యాణ్,సెక్రటరీగా బత్తుల అజయ్,ప్రచార కార్యదర్శిలుగా బోదాసు రవి, కుంచపు సంపత్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు బత్తుల రాజయ్య,వల్లపు సమ్మయ్య,బత్తుల రమేష్,మల్లేష్, చెన్నయ్య రాజు,పవన్,చిన్న మల్లయ్య,నాగరాజు,మహేష్, మల్లేష్,రాజయ్య,ఎల్లయ్య, కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో వెలుగులు నింపిన ఎల్ఈడి లైట్లు

- సర్పంచ్ మారేపల్లి భాగ్యలక్ష్మి పాపారావు

**శంకరపల్లి ప్రతినిధి జనవరి 18(ప్రజాస్వరం):**

ఎల్వర్తి, కొజ్జాగూడ గ్రామాల అభివృద్ధియే ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని, అందులో భాగంగానే నేడు వీధిలైట్ల ఏర్పాటు కార్యక్రమం చేపట్టామని ఎల్వర్తి సర్పంచ్ మారేపల్లి భాగ్యలక్ష్మి పాపారావు అన్నారు. ఆదివారం నాడు ఎల్వర్తి మరియు కొజ్జాగూడ గ్రామాలలో సుమారు 150 ఎల్ఈడి లైట్లను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామాల్లోని ప్రతి వీధి చీకటి లేకుండా ఉండాలనే ఉద్దేశంతో నాణ్యమైన ఎల్ఈడి లైట్లను అమర్చినట్లు తెలిపారు. దీనివల్ల రాత్రి సమయాల్లో ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు మరియు వృద్ధులకు ప్రయాణం సురక్షితంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ కాంత్ రెడ్డి, పార్టీ ప్రెసిడెంట్ ఆర్. వెంకట్ రెడ్డి గారు,మాజీ డిప్యూటీ సర్పంచ్: విక్రం రెడ్డి, గ్రామ పెద్దలు మహందర్ రెడ్డి, చెన్నారెడ్డి, వెలిమెల మల్లన్న, జగన్ మౌళి, గోపాల్, అలానే వార్డు సభ్యులు, గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, లైట్ల ఏర్పాటు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.





## స్వప్రయోజనాల కోసమే సస్పెండ్ నాటకం

- కాంగ్రెస్ బహిష్కృత నేతలు పిల్లుట్ల బక్కయ్య,కట్టా వెంకట్ రెడ్డి, కోడూరు వెంకన్న

**మాడ్గులపల్లి,జనవరి 18(ప్రజాస్వరం):**

తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసమే మాడ్గులపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తమను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నాయకులు పిల్లుట్ల బక్కయ్య, కట్టా వెంకటరెడ్డి, కోడూరు వెంకన్న, లు ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో కర్ణం లింగయ్య నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో మాడ్గులపల్లిగ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తనకు పోటీ చేసే అవకాశంకల్పించగా మంత్రి నిర్ణయానికి విరుద్ధంగా ప్రస్తుత సర్పంచ్ ఆరూరి నరేష్ నామినేషన్ వేయడం జరిగింద ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తాను పోటీ నుండి వైదొలికి అరూరి నరేష్ కుసంపూర్ణమద్దతుప్రకటించడమేకాకుండా వ్యక్తిగతంగా రూ .లక్ష రూపాయలు ఖర్చు చేసిగెలిపించడంజరిగిందన్నారు. ఓడ ఎక్కినంత సేపు ఓడ మల్లయ్య, ఓడ దిగాక బోడ మల్లయ్య అన్న చందంగా స్థానిక సర్పంచ్ ఆరూరి నరేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న గౌడ్ ల ప్రవర్తన ఉందని పిల్లుట్ల బక్కయ్య ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పార్టీ ఇచ్చిన డబ్బులను కొందరు తమ వద్దనేఉంచుకొని కాలయాపన చేస్తుండగా లెక్కలు చెప్పమని ప్రశ్నించి నందుకే పొమ్మన లేక పొగబెట్టినట్లుతమపై సస్పెండ్ నాటకం ఆడుతున్నారన్నారు. గతంలో గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వకుండా ప్రత్యర్థి పార్టీకి మద్దతు తెలిపి ఓట్లు వేయించిన నాయకుల పై ఎందుకు చర్య తీసుకోలేదో సమాధానం చెప్పాలనిఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ విధానాలకు కట్టుబడి ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తమపై కావాలనే కొందరు స్వార్థపరులు జట్టుగా ఏర్పడి తమకు కోరగాని కొయ్యగా మారామనే నేపంతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం అనైతికమన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేశామనే ఆరోపణలను ఖండించారు. దమ్ముంటే తమపై చేసిన ఆరోపణలను రుజువు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి తమను సస్పెండ్ చేసే అధికారం ఎవరికి లేదన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి ఉంటే ఆ పార్టీలోకి మారే మండల కేంద్రానికి చెందిన కట్టా సిద్దార్థ రెడ్డి పన్నిన కుట్రలో భాగమే కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే నాయకుల ను బహిష్కరించడం అన్నారు. తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ నుండి తమను బహిష్కరిస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని భేషరతుగా వెనక్కు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఖబర్దార్ కాలే యాదయ్య- - - నువ్వు ఎక్కడ రమ్మంటావో చెప్పు.

- కాలే యాదయ్య ఆరోపణలకు భీం భరత్ ఘాటైన కౌంటర్
- మామూళ్ల ఆరోపణలపై మీడియా సాక్షిగా భీం భరత్ బహిరంగ సవాల్
- మామూళ్లు ఎక్కడ- ఎప్పుడు ఇచ్చావో చెప్పాలి.
- లేదంటే చేవెళ్ల అంబేద్కర్ విగ్రహం ముందు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి.
- షాబాద్ లో ఎదురైన ఘటనలే ప్రతి చోట చూస్తావ్
- కాంగ్రెస్ పెద్దలు నాకు ఇచ్చిన హామీని గౌరవిస్తున్నా
- కాలే యాదయ్య చేవెళ్లలో చేసిన అక్రమాలపై నోరు మూసుకున్నాను.
- ఇలాగే వ్యవహరిస్తే చేవెళ్లలో నువ్వు ఎట్లా తిరుగుతావో చూస్తా


**మొయినాబాద్ జనవరి 18(ప్రజాస్వరం):**



అటు ఇటు కానీ కాలే యాదయ్య నాకు గత పదేళ్లుగా తన వద్ద మామూళ్లు తీసుకున్నాడని ఆరోపించగా, దీనిపై స్పందిస్తూ భీం భరత్ ఆదివారం మొయినాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించి ఘాటైన కౌంటర్ ఇచ్చారు. భీం భరత్ మాట్లాడుతూ, తనపై చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఖండించారు. "నిజంగా నీకు దమ్ము, ధైర్యం ఉంటే నేను మామూళ్లు తీసుకున్నానని చెబుతున్న ఆధారాలను బహిరంగంగా బయట పెట్టాలి. ఎక్కడ, ఎప్పుడు, ఎంత ఇచ్చావో చెప్పాలి. లేదంటే చేవెళ్ల అంబేద్కర్ విగ్రహం ముందు ముక్కు నేలకు రాసి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి" అని డిమాండ్ చేశారు. "ఖబర్దార్ కాలే యాదయ్య- - - నువ్వు ఎక్కడ రమ్మంటావో చెప్పు. నిరూపణకు నేను సిద్ధం. లేకపోతే ఇటీవల షాబాద్‌లో నీకు ఎదురైన సంఘటనలే ప్రతిచోట ఎదురవుతాయి" అంటూ తీవ్ర హెచ్చరికలు చేశారు. ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని, అధిష్టానం చర్యలు తీసుకుంటే అంగీకరిస్తానని భీం భరత్ తెలిపారు. అయితే చర్యలు లేకపోతే చేవెళ్లలో కాలే యాదయ్య ఎలా తిరుగుతాడో చూస్తానని స్పష్టం చేశారు. తాను కాంగ్రెస్ పెద్దలు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటివరకు మౌనం పాటించానని, కానీ ఇకపై పార్టీ నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న వేధింపులను సహించబోనని భీం భరత్ చెప్పారు. ప్రతిరోజూ నియోజకవర్గం నుంచి వంద మందికి పైగా ప్రజలు తన వద్దకు వచ్చి సమస్యలు చెబుతుంటారని, అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు. గతంలో తనకు సంబంధం లేని సంఘటనను ఆసరాగా చేసుకుని కాలే యాదయ్య తనపై పీడీ యాక్ట్ సహా అనేక కేసులు పెట్టించి తనను చంపేందుకు కుట్రలు చేశాడని భీం భరత్ సంచలన ఆరోపణలు చేశారు. ప్రజల దయ, ఆశీర్వాదాలతోనే తాను ప్రాణాలతో బయటపడ్డానని అన్నారు.

## బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**శంకర్ పల్లి జనవరి 18(ప్రజాస్వరం):**



సమతా నాలెడ్జ్ సెంటర్, హైదరాబాద్ లో భారతీయ బౌద్ధ మహాసభ తెలంగాణ రాష్ట్రం టిబిఎస్ఐ వారు రూపొందించిన 2026 కాలమని ప్రజాకవి గాయకుడు, ప్రకృతి ప్రేమికుడు జయరాజ్, రిటైర్డ్ ఐఏఎస్ ఆర్ సుబ్బారావు, మాస్టర్ జి, ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సత్యయ్య, బిఎస్ఐ స్టేట్ ప్రెసిడెంట్ పరంధాములు, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, ఆర్థిక కార్యదర్శి నర్సింలు, మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్ మర్పల్లి అశోక్ చేతుల మీదుగా ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం జీవితంలో సంతోషంగా, సుఖంగా, శాంతియుతంగా, అహింస మార్గంలో జీవించడానికి తథగత సిద్ధార్థ గౌతమ బుద్ధుడు సూచించిన బౌద్ధ మార్గం, ఆధునిక కాలానికి ఎంతగానో మేలు చేస్తుందని, అబద్ధం, అన్యాయం, నేరం, మోసం, చెడు అలవాట్లకు దూరంగా ఉంచి సత్మార్గంలో నడవడానికి బుద్ధుడు ప్రవచించిన పంచ సూత్రాలు బోధిస్తున్నాయని, బౌద్ధం అనేది మతం కాదని అది ఒక జీవన విధానమని, ఆధునిక కాలంలో ప్రపంచంలో జరుగుతున్న అల్లర్లు, అలజడులు, అసాంఘిక కార్యకలాపాలు, యుద్ధాలు, మరణ కాండాల మూలంగా ప్రపంచం నేడు బుద్ధుడు సూచించిన శాంతి మార్గాన్ని కోరుకుంటుందని తెలియజేయడం జరిగింది. రాబోయే రోజుల్లో చివరికి ప్రపంచంలో శాంతియుతమైన బౌద్ధ జీవన విధానమే నిలబడుతుందనీ ఈ సందర్భంగా వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో, బిఎస్ఐ ప్రతినిధులు సంజీవరెడ్డి, సురేందర్, నాగేందర్, అనంతయ్య లింగమయ్య, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## 2వ వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేస్తా మహమ్మద్ నజీర్

**శంకర్ పల్లి జనవరి 18(ప్రజాస్వరం):**

రంగా రెడ్డి జిల్లా, శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో గణేష్ నగర్ 2వ వార్డుకు సంబంధించిన మహమ్మద్ నజీర్ గతంలో కాంగ్రెస్ పార్టీ కోసం 20 సంవత్సరాల పని చేశాను. ఇప్పుడు మా వార్డ్ లో జనరల్ మహిళా రిజర్వేషన్ డిక్లేర్ చేయబడింది. మేము బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో అవరోధాలను ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశాం. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. మాకు ప్రాధాన్యత ఇచ్చి అవకాశం ఇవ్వాలి. రాబోయే ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన మాలాంటి వారికి పార్టీ నుండి బి ఫాం ఇచ్చి మాలాంటి యువత ను ప్రోత్సహించగలరని పార్టీ పెద్దలను కోరారు.



## తెలంగాణలో ప్రైవేట్ స్కూల్ ఫీజులకు కళ్లెం... త్వరలో కొత్త చట్టం

- ఎప్రైవేట్ స్కూల్ ఫీజుల నియంత్రణకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు
- ఎరెండేళ్లకు ఒకసారి 8 శాతం ఫీజు పెంపునకు ప్రతిపాదన
- ఎప్రభుత్వ నిర్ణయంపై ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల అభ్యంతరం
- ఎత్వరలో కేబినెట్ ముందుకు ఫీజుల నియంత్రణ బిల్లు

**తెలంగాణ బ్యూరో జనవరి 18(ప్రజాస్వరం):**



తెలంగాణలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సామాన్య తల్లిదండ్రులపై భారం తగ్గించే లక్ష్యంతో రెండేళ్లకు ఒకసారి కేవలం 8 శాతం మాత్రమే ట్యూషన్ ఫీజు పెంచుకునేలా విధివిధానాలు ఖరారు చేసింది. ఈ మేరకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడానికి కసరత్తు చేస్తోంది. ఈ అంశంపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సుల మేరకు విద్యా కమిషన్ "తెలంగాణ ప్రైవేట్ అన్ఎయిడెడ్ స్కూల్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ముసాయిదా బిల్లు 2025"ను సిద్ధం చేసింది. పురపాలక ఎన్నికల తర్వాత జరిగే కేబినెట్ సమావేశంలో ఈ బిల్లును ఆమోదించి చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. నిబంధనల ప్రకారం, 8 శాతం కంటే ఎక్కువ ఫీజు పెంచాలనుకుంటే, ప్రభుత్వం ఏర్పాటు చేసే రాష్ట్రస్థాయి కమిషన్ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. అయితే, ప్రభుత్వ ప్రతిపాదనను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఏటా ద్రవ్యోల్బణం 56 శాతం పెరుగుతోందని, టీచర్ల జీతాలు, భవనాల అద్దెలు ఏటా పెరుగుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో రెండేళ్లకు ఒకసారి 8 శాతం పెంపు ఏమాత్రం గిట్టుబాటు కాదని స్పష్టం చేస్తున్నాయి. ఉన్నత విద్యా సంస్థల మాదిరిగా పాఠశాలల్లో యాజమాన్య కోటా వంటి అదనపు ఆదాయ మార్గాలు ఉండవని వారు గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల్లో ఉన్నట్లుగా ఏటా ఫీజులు పెంచుకునే అవకాశం కల్పించాలని యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంపై చర్చించేందుకు త్వరలోనే మంత్రివర్గ ఉపసంఘంతో ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు భేటీ కానున్నారు. అటు తల్లిదండ్రులకు ఉపశమనం, ఇటు విద్యాసంస్థల మనుగడ మధ్య ప్రభుత్వం ఎలాంటి మధ్యేమార్గం కనుగొంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# మంజీరలో మాఘ స్నానాలు

## ఏడుపాయలకు పోటెత్తిన జన సందోహం



**మెదక్ జనవరి 18 (ప్రజా స్వరం) :**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ మాత అమ్మవారి సన్నిధిలో ఆదివారం జన సందోహంగా మారింది. మాఘ అమావాస్య సందర్భంగా రాష్ట్రం నుండే కాకుండా మహా రాష్ట్ర, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి పుణ్యస్నానాలు ఆచరించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉదయాన్నే ఐదు గంటలకు ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. ఏడుపాయల్లోని మంజీరా నది పాయల్లో మరియు ఘనపూర్ ఆనకట్ట వద్ద ఏర్పాటు చేసినటువంటి షవర్ల వద్ద భక్తులు పుణ్యస్నానాలు చేసి దుర్గామాతను దర్శించుకున్నారు. పలువురు భక్తులు బోనాలు తీసి, ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. వేలాదిగా తరలి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటికీటలాడింది. రద్దీ ఎక్కువగా ఉండటంతో అమ్మవారి దర్శనానికి భక్తులు చాలా సేపు క్యూ లైన్లలో వేచి ఉండాల్సి వచ్చింది. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేందుకు 250 మంది పోలీసులతో బందోబస్త్ నిర్వహించారు. జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ బందోబస్తును పరిశీలించారు.





EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
**EDITOR : PURAM MAHESHWAR.** RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999